స్కెచ్

# రంగుటద్దాలు

—సుధామ

ఎదురుగా వుంటే ఎక్కడ తన తప్పిదాలు తనకంటు బడి భయపెట్టిస్తాయో అని కాబోలు ఈ మధ్య కొందరు అద్దాలతో కళ్లు కప్పుకొని, అంతదగ్గరగా అద్దాలను తమలు చెక్కించుకొన్నాక తమ లోపాలను తమలోనే కప్పుకొని, కళ్ళు విప్పుకొని ఆ అద్దాలలోంచి ఎదుటివాడి లోపాలకు ఎక్స్‌రేలు తీద్దామని యత్నిస్తున్నారు. స్వార్థం, సంకుచితత్వం స్వచ్ఛంగా విహరిస్తున్న నేడు వాటికి ప్రతీకలుగా రంగుటద్దాలు విలుస్తున్నాయి. అయిదు పైసలతో బ్లాక్లెట్ కొనుక్కున్న బుడుతడు దానిని కప్పవరిచిన వసువు బ్లాక్లెట్ కాయితాన్ని కళ్ళకు దగ్గరకు తెచ్చుకొని అందులోంచి తన దృష్టి సారించి "ఐతే గమ్మత్తుగావుందే! అంతా ఎరుపుగా కనిపిస్తోంది, అమ్మ ఎరుపు. నాన్న ఎరుపు" అని కేరింతలు కొడతాడే. అంతా ఎరుపు మయం అని తనకలా కనిపిస్తోందో అంతా అలానే వుంటుంది అని అనుకుంటున్నాడే— అంతే!— పెద్దలైనా కూడా వచ్చినా ఈ బుద్ధిలో ఏమ మార్పులేదు. అయితే వీళ్ళ రంగు మరో రకం. వాడు కాగితం ముక్కలోంచి చూస్తే వీళ్ళు రంగుటద్దాల లోంచి చూస్తారు. కూలింగ్ గ్లాస్ పెట్టుకున్న వాడు ఎండలో చల్లదనాన్ని అనుభవిస్తూ అర్థం రంగులోనే అంటే—అదు వచ్చాగానో, నీలంగానో అంతటినీ చూడడంలేదూ! అయితే ఇప్పుడు కొందరు మహాపురుషులు కేవలం అలా చూడడంలేదు ఆ రంగుటద్దాలలోంచి తమ స్వార్థసంకుచిత రంగుటద్దాల లోంచి లోకాన్ని చూస్తూ అందరూ అలాంటివారే అని కామెర్లరోగికి ప్రపంచమంతా పచ్చనైనట్టుగా భావిస్తున్నారు. నా గ్లాసుల లోంచి నేను ఎదుటివాడిని పరిశీలిస్తే—నాలో వున్న ప్రతిలోపమూ వాడిలోనూ వున్నట్టే అగుపిస్తుంది, పిల్లవాడు ఎరుపు కాగితంలోంచి పరికించినప్పుడు సమస్తమూ అలానే కనిపించినట్లు. ఎవడికివాడు ఇలా తమ గ్లాసుల లోంచి లోకాన్ని పరిశీలిస్తూ, పరిశీలిస్తూన్నప్పుడు స్వార్థం, సంకుచితత్వం చెంత చేరకుండా తిరుగుతారేమో గానీ స్వీయలోపాలు తెలిసేదెలాగ? పండిన పడుచుతనంలో విరగ్గొట్టి మంచిలోకానికి పంపేదెలాగ?

రంగు అంటే విధము అని అర్థం వుంది. తన రంగుతో కానితరులను చూస్తుంటాడు మనిషి. లాగునే అవి తనకు ముద్దొస్తాయి. అవి పగిలిపోతే అసలు రంగు బయటపడి కళ్లకైద్దు కమ్మిన దొంగపట్టు బడినట్లు ఏమీతోచక, కాని కనిపించక గగ్గోలు పెడతాడు మనిషి. వాటిలోంచి చూడడం అంటే సంకుచితబుద్ధితో చూడడమనేకాదు, భూతద్దాలలోంచి చూడడమని అనుకోవచ్చు. అలా ప్రతిది రంగుటద్దాలలోంచి పరిశీలిస్తామెందుకు?—అంటే స్వార్థం, సంకుచిత బుద్ధులతో చూడడమేగాక గోరంతలు కొండంతలుగాచేసి దానిని ధన్యున్నట్లు చెప్పడమే దానికి మరింత రంగుపూసి.

అవి ఇప్పట్లో లేని మనిషి దొరకడం కష్టమేమో! ఇవి షాపుల్లో దొరికేవి కావు, అవి కొనుక్కునేందుకు మీరు ఆ దుకాణానికి వెళ్ళినప్పుడూ ఆ యజమానిగారు వాటి వాణ్యం ఎలావున్నా తన వాటితో చేరికపెట్టి ధరని మిమ్మల్ని చూసి నిర్ణయిస్తారు. అది దర్పం పెంచుకొని పర్వాంతా మీమీద బుసకొడుతుంది.

జీవితాన్ని వాటిలోనే అనుభవిస్తే ఆనందం అర్థవనమై దొంగవచ్చునేమోగానీ, అవి పగిలే రోజులా వ్యాక సుడిగుండాలు ఎదురౌతాయి.

నాయకుడికి పదవినిషా, యజమానులకు అధికారదర్పం, వ్యాపారికి లాభాపేక్ష రంగుటద్దాలై వారందులోంచే లోకాన్ని చూస్తుంటే వేళ్ళ మనుషుల్ని తన గ్లాసుల లోంచి చూస్తుంది, **అద్దం నీ ఆత్మకాదు నువ్వు** చెప్పినట్టు వినడానికి. అద్దంలో నీవు వాటుగా వుండి చూస్తే ఎదుటివాడు కనిపిస్తాడుగానీ అద్దం తిరగబడి నీ ముందు నిలచినప్పుడు అదానికి ఎదురుగా నీవు నిలోప్పవలసివచ్చినప్పుడు, ఇంతకాలం నువ్వు తనను అదలించావని సంతోషించి తన రంగుగ్లాసుల్లోంచి అద్దం నిన్ను చూడదు పరికరా నీ ఆకారం బయటపెడుతుంది. నీతో వున్న లోపాల భాండాగారం విప్పిన పడేస్తుంది. అప్పుడు అద్దంమీద నీప్రతాపం ప్రదర్శించి సహస్రసముకలు చేసినా అన్ని రంగుల గ్లాసులలోనూ నిన్నే వెక్కిరిస్తుంది. వెయ్యి వాక్కులతో నీ వ కుటిలంగా నీ పాపం నిన్ను చూసి వికటంగా నవ్వుతుంది. ★